క్లుప్తంగా

ఆశా వర్కర్లకు వేతనం పెంచాలి



నిజామాబాద్ సిటీ : ఆశా వర్కర్లు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, వారికి నెలకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలో ఉన్న కార్యాలయంలో ఆశావర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశావర్కర్లు ఉదయం 8 నుంచి రాత్రి 9 గంటల వరకు విధులు నిర్వహిస్తున్నారన్నారు. వెయ్యిమంది జనాభాకు ఒక ఆశ వర్కర్ ఉండాలి. కానీ 3 వేల నుంచి 4 వేల జనాభాకు ఆశ వర్కర్ విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఆశావర్కర్లకు పనిఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆశావర్కర్లు సర్స, శోభ, స్వప్న, మహాదేవి, కవిత, పద్మ, లలిత, సుమలత, అనీషా బేగం, హనీఫా, లావణ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి టెంట్ వితరణ



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు రామాలయానికి కోటగిరి గంగనారాయణ అనే భక్తుడు రూ. పది వేలు విలువ చేసే టెంట్‌ను వితరణ చేశారు. దాతకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బాకారం రవి, ప్రధాన కార్యదర్శి కుందేళ్ల శ్రీనివాస్, కోశాధికారి నక్క రాజేందర్, భూపాల్, పల్లికొండ లింబాద్రి, పెండ్లి రాజేశ్వర్, ఆంజనేయులు, చిన్న గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను అప్రమత్తం చేయాలి



పెర్కిట్: భారీ వర్ష సూచనతో ఆర్మూర్ మండలంలోని అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ ఎంపీడీవో శివాజీకి సూచించారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో శివాజీతో రక్షణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం వీడియో కాల్ ద్వారా గ్రామ కార్యదర్శులతో మాట్లాడి గ్రామాల్లో పరిస్థితులను తెలుసుకున్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మారుతినగర్ శ్రీకృష్ణ మందిరం ప్రాంతంలో కురుస్తున్న వర్షం



అలుగు పారుతున్న మంచిప్ప పెద్ద చెరువు

దంచికొట్టిన వాన

- నిండిన చెరువులు, ప్రవహిస్తున్న వాగులు
- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు



ఉధృతంగా ప్రవహిస్తున్న సిర్నాపల్లి వాగు



మోపాల్/ ఇందల్వాయి/ సిరికొండ/ ధర్పల్లి/ నిజామాబాద్ రూరల్/సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్–నిజామాబాద్ : నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. దీంతో జిల్లా కేంద్రంలో వాహనదారులు, పాదచారులు గొడుగులు పట్టుకొని ప్రయాణించారు. వర్షంతో ప్రధాన రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. మోపాల్ మండలంలో 45.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షాలకు మంచిప్ప పెద్ద చెరువు అలుగు పారుతుండగా, కొండెం చెరువు, కంజర్ పెద్ద చెరువు, మోపాల్, సిర్‌పూర్, కులాస్‌పూర్, బాడ్సి, తాడెం, తదితర చెరువుల్లోకి వర్షపు నీటితో నిండుకుండల్లా మారాయి. వర్షాలకు అమ్రాబాద్, ఎల్లమ్మకుంట గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. లోలెవల్ వంతెనపై నుంచి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఎల్లమ్మకుంట–చద్మల్ గాంధారి వైపు అధికారులు రాకపోకలు నిలిపివేశారు. మంచిప్ప చెరువును ఇన్‌చార్జి ఎమ్మార్వో సరిత, ఆర్ఐ రాజేశ్వర్, ఇరిగేషన్ డీఈ బాలరాజు, ఏఈ శ్రీనివాస్ అధికారులు పరిశీలించారు. ఇందల్వాయి మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షంతో చెరువు, అలుగులు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. సిర్నాపల్లి జానకీబాయి చెరువు అలుగు పారడంతో సిర్నాపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. సిరికొండ మండలంలో 19.4 మి.మీ వర్షం కురిసింది. వర్షానికి పొలాల్లో నీళ్లు చేరాయి. మొండి వాగు, కప్పలవాగు ప్రవహించాయి. చెరువుల్లోకి నీళ్లు స్వల్పంగా వచ్చాయి. గడ్కోల్ వద్ద కప్పలవాగుపై వంతెన పూర్తికాకపోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ మండల అధికారులను ఆదేశించారు. సిరికొండ మండలం గడ్కోల్ వద్ద కప్పలవాగు ప్రవాహాన్ని ఆర్డీవో పరిశీలించారు. అప్రోచ్ రోడ్డు లేనందున వాగును ఎవరూ దాటవద్దని తెలిపారు. అనంతరం తహసీల్ కార్యాలయంలో వర్షాలపై తహసీల్దార్ రవీందర్ రావు, ఎంపీడీవో మనోహర్‌రెడ్డితో సమీక్షించారు. ధర్పల్లి మండలంలోని దుబ్బాక నుంచి రేకులపల్లి గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో శిథిలావస్థలో ఉన్న వంతెనను ఆర్డీవో రాజేంద్ర కుమార్ మండల స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. వంతెన కింది భాగంలో పిల్లర్లు దెబ్బతిని ఉండడంతో వెంటనే కలెక్టర్‌తో పాటు ఆర్అండ్‌బీ అధికారులకు ఫోన్‌లో మాట్లాడి వంతెన పరిస్థితులను తెలియజేశారు. తహసిల్దార్ శాంతా, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీవో రాజేశ్ తదితరులు ఉన్నారు. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రమాదకరంగా ఉన్న ఖానాపూర్ ప్రాంతంలో భారీకేడ్లను ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్‌హెచ్‌వో మహ్మద్ ఆరిఫ్ తెలిపారు. ముత్తకుంట, ఖానాపూర్ వద్ద వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని పేర్కొన్నారు. వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





మారుతినగర్‌లో వర్షంలో ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న పోలీసులు



అమ్రాబాద్–ఎల్లమ్మకుంట రోడ్డును నిలిపివేసిన పోలీసులు



సిరికొండ: అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీవో



ఖానాపూర్ వద్ద ఏర్పాటు చేసిన భారీకేడ్లు



దుబ్బాక శివారులో వంతెనను పరిశీలిస్తున్న అధికారులు

దేశం గర్వించదగ్గ నాయకుడు వాజ్‌పేయి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి దేశం గర్వించదగ్గ నాయకుడని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ పునఃనిర్మాణం కోసం దేశభక్తి పెంపొందించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో క్రియాశీలకంగా పని చేశారని తెలిపారు. వాజ్‌పేయి గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ప్రధానిగా దేశానికి సుపరిపాలన అందించి చరిత్రలో నిలిచిపోయారని, రాజకీయ భీష్మ పితామహుడిగా అటల్ జీ పార్టీలకతీతంగా అందరూ మెచ్చిన నాయకుడన్నారు. ఆయన సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం వాజ్‌పేయి జయంతిని సుపరిపాలన దినంగా జరపడం గర్వకారణమని అన్నారు. నేటి యువత, రాజకీయ నాయకులు అటల్ జీని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని, ఆయన కలలు కన్న జాతీయ పునర్నిర్మాణం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్లు, నాయకులు మల్లేశ్ యాదవ్, మాస్టర్ శంకర్, ప్రభాకర్, కోడూరు నాగరాజు, పుట్ట వీరేందర్, హరీశ్ రెడ్డి, పంచరెడ్డి శ్రీధర్, పవన్ ముందాడ, ఇప్పకాయల కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన నాయకుల అరెస్ట్, విడుదల



పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న గిరిజనులు

ఇందల్వాయి: ఇందల్వాయి మండల సమీపంలో కోర్టు కేసులో ఉన్న ఓ వివాదస్పద భూమిలో తీజ్ ఉత్సవాల నిర్వహణకు సిద్ధమైన కొందరు గిరిజన నాయకులను ఇందల్వాయి పోలీసులు శనివారం ముందస్తు అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడిచిపెట్టారు. వివరాలిలా ఉన్నాయి. ఇందల్వాయి రెవెన్యూ శివారులోని 787 సర్వే నంబర్‌లో ఉన్న కొంత ఖాళీ స్థలంలో మండల బంజారా సంఘం నాయకులు కొన్నేళ్లుగా తీజ్ ఉత్సవాలు జరిపేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అందుకోసం నిర్మించిన గద్దెలను, జెండాలను గతంలో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయమై గతంలో ఘర్షణలు చోటు చేసుకోగా వ్యవహారం కోర్టు వరకు వెళ్లింది. ఇప్పుడు కోర్టు కేసులో ఉన్న ఆ స్థలంలోకి గిరిజన నాయకులు వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. అయినా గిరిజన నాయకులు వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు ముందస్తు అరెస్టు చేసి వారిని డిచ్‌పల్లి పీఎస్‌కు తరలించారు. అరెస్టును నిరసిస్తూ పెద్ద సంఖ్యలో గిరిజనులు ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌కి చేరుకొని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న ఏసీపీ వెంకట రాజారెడ్డి ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌కి చేరుకొని కోర్టు ఆదేశాలను అందరు పాటించాలని సూచించారు. అరెస్ట్ అయిన మాజీ ఎంపీపీ రమేశ్ నాయక్, తుకారం నాయక్,రాజు నాయక్ తదితరులను పోలీసులు విడిచిపెట్టడంతో గిరిజనులు అక్కడినుంచి వెళ్లిపోయారు.

దేవాలయాలు మన సంప్రదాయాలకు ప్రతి బింబాలు



ఖిల్లా రఘునాథ ఆలయంలో పూజలు చేస్తున్న కంచర్ల వెంకటరమణ, కమిటీ సభ్యులు

నిజామాబాద్ రూరల్: దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతి బింబాలని ప్రముఖ ధార్మికవేత్త, భక్తరామదాసు ముని మనువడు కంచర్ల వెంకటరమణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న గీతా భవనంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం ఖిల్లా రఘునాథ రామాలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇందూరు భద్రాద్రి ఖిల్లా రఘునాథ ఆలయాన్ని కొనియాడారు. అనంతరం సారంగాపూర్ హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గీతా భవనం అధ్యక్షుడు ఎంఎస్ నరసింహ చారి, మేడిచర్ల ప్రభాకర్ రావు, అరెట్టి లక్ష్మీనారాయణ, జనగామ చంద్రశేఖరశర్మ, వెంకట స్వామి, ఇంజినీర్ గంగాధర్, జీఎం శంకర్, ఖిల్లా రామాలయ కమిటీ సభ్యులు వీరేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సాక్షి (గాయత్రినగర్)

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



శ్రేయాన్స్, శ్రీకృతి(గాయత్రినగర్)

నిజామాబాద్ రూరల్/ ఇందల్వాయి/ మోపాల్/ ధర్పల్లి/ సిరికొండ/ డిచ్‌పల్లి: కృష్ణాష్టమి వేడుకలను నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గ ప్రజలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉట్టి కొట్టారు. చిన్నారులు కృష్ణుడు, బాలికలు గోపికల వేషధారణలో అలరించారు. కృష్ణుడు నడిచిన ధర్మ మార్గం సమస్త మానవాళికి ఆదర్శం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంని సారంగపూర్ హనుమాన్ ఆలయాన్ని, దుబ్బ సెంట్రల్ వేర్‌హౌస్ దగ్గర నిర్వహించే గోసేవా కార్యక్రమంలో, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఇంద్రాపూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, డివిజన్ మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక, శ్రీధర్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నగరంలోని శివాజీనగర్‌లో ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో, మురళీ కృష్ణ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కంఠేశ్వర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో డోలారోహణం నిర్వహించారు. శ్రీరామ నందరాయ్ గౌరదాస్ ప్రభుజీ పండుగ విశిష్టతను వివరించారు. శ్రీ గీతా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడె శెనిశెట్టి కిషన్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శంకరయ్య గుప్తా, కోశాధికారి లక్ష్మీనారాయణ గుప్తా, ఉపాధ్యక్షులు గుండయ్య, శంకరయ్య, సభ్యులు నారాయణ శ్రీనివాస్, ప్రవీణ్ రాజేశ్వర్, కిషన్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. నగరంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ వనిత అధ్యక్షురాలు వీరమల్లి రజిత ఆధ్వర్యంలో డోలారోహణం నిర్వహించారు. ఇందల్వాయి మండల వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలను అన్ని గ్రామాల్లో వీడీసీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉట్టి కొట్టేందుకు యువకులు పోటీపడ్డారు. మోపాల్ మండలంలోని యాదవ సంఘాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరశివారులోని ఆర్యనగర్‌లో ఉన్న గీతాంజలి పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధర్పల్లి మండలంలో, సిరికొండ మండలంలోని గడ్కోల్, కొండూర్, నారాయణపల్లె, పెద్ద వాల్గోట్‌లో కృష్ణాష్టమి వేడుకలు చేపట్టారు.



గోపిక కృష్ణుని వేషధారణలో ఉన్న పిల్లలతో ఎమ్మెల్యే



కంఠేశ్వర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో చిన్నారుల కృష్ణారాధ వేషధారణ నృత్యాలు



మోపాల్ మండలం గీతాంజలి పాఠశాలలో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



సిరికొండ: నారాయణపల్లెలో ఉట్టి కొట్టేందుకు పోటీ పడుతున్న యువకులు





ఇందల్వాయి మండలం లోలంలో..



సునిశిత్, ధర్పల్లి



శివాంక్, వినాయక్‌నగర్





జౌకిత్(నాగారం)



సహస్ర ,పద్మనగర్..



ధ్రువనఖ రెడ్డి, రిదిరెడ్డి



రిథన్‌రెడ్డి, వినాయక్‌నగర్



సహస్ర, వినాయక్‌నగర్



శ్రీకృష్ణ రాధ వేషధారణలో చిన్నారులు



హాస్య నందిత, హరిణి

రియాన్సీ

తన్విత, వినాయక్‌నగర్



హనీష, వినాయక్‌నగర్



స్వామివారికి పూజలు చేస్తున్న ఇస్కాన్ ప్రతినిధులు



ధర్పల్లిలో..



అధిర భట్‌రాజ్, ముబారక్‌నగర్

శివాత్మిక, మాధ్విక్(కెనాల్‌కట్ట)



అహన్‌రెడ్డి

నచికేత్, హిమాన్ష్



దుబ్బలోని శ్రీకృష్ణ ఆలయంలో ఎమ్మెల్యే ధన్‌పాల్, నుడా చైర్మన్ కేశవేణు